పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి

ప్రజాశక్తి - సీతానగరం

ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తం చేశారు. ములకల్లంక నుంచి బొబ్బిల్లంక గ్రామానికి వరద ఉధృతి పెరగడంతో రాకపోకలు నిలిచి పోయాయి. బొబ్బిల్లంక గ్రామస్తులు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. ప్రస్తుతం గోదావరి ఇన్ ఫ్లో పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలను ముందుగానే సిద్ధం చేసుకుంది విపత్తుల నిర్వహణ శాఖ. తూర్పుగోదావరి జిల్లాలో సహాయక చర్యల కోసం అందుబాటులో ఉంచారు. అధికారులు. అధికారులంతా కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే చేపలు పట్టడానికి, ఈత కోసం వెళ్ళకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

పంచాయతీలకు షాక్

- 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.15 కోట్లు జమ
- ఆందోళనలో సర్పంచ్‌లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు మళ్లీ షాక్ ఇచ్చింది. 15 వ ఆర్థిక సంఘం నిధుల్లో కరెంట్ బిల్లు జమ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక సంఘం నిధులు విడుదలైన ప్రతిసారి ప్రభుత్వం ఇదే విధానం అమలు చేస్తుంది. ఇప్పటికే కనీస వసతులు లేక గ్రామీణులు సతమ తమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాగూ పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వడం లేదు. కనీసం ఆర్థిక సంఘం నిధులైనా పంచాయతీలకు జమచేస్తే ఆ సొమ్ముతో కనీసం తాగునీరు, రహదారులను ఏర్పాటు చేసుకోవచ్చని పంచాయతీ పాలకవర్గాలు ఆశించాయి. అయితే ఇప్పుడు కరెంటు బిల్లులకు జమ చేస్తామన్నందంతో సర్పంచ్‌లను ఆందోళనకు గురి చేస్తోంది. మైనర్ పంచాయతీలకు గతంలో ప్రభుత్వాలే కరెంటు బిల్లులు చెల్లించేవి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలు చెల్లించకపోగా. జిల్లాలో 279 పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు టైడ్, అన్ టైడ్ గ్రాంట్ రూ.35 కోట్లు రానున్నాయి. ఈ నిధులతో గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు, పైప్‌లైను, డ్రైన్స్, రోడ్లు ఇతర నిర్మాణాల కోసం ఖర్చు చేయాల్సి ఉంది.

ఆర్థిక సంఘం నిధులు కరెంట్ బిల్లులకే సరి

జిల్లాలో ఎన్నికైన సర్పంచ్‌లుగా బాధ్యతలు చేపట్టి మూడేళ్ల గడిచింది. పంచాయతీలకు అభివృద్ధి చేయాలని కొంత మంది సర్పంచ్‌లు కలలు కన్నారు. అయితే సర్పంచ్ అయ్యాక తత్వం బోధపడింది. తొలుత కొద్దిరోజులు చెక్‌పవర్ ఇవ్వడంలో జాప్యం కావడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఇవ్వకపోవడం పంచాయతీల ఖాతాల్లో నిధులు లేకపోవడంతో కనీస వసతులు తీర్చలేక సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. దీంతో చాలా మంది సొంత నిధులు వెచ్చించి పైప్‌లైన్లు, మోటారు రిపేర్లు, శానిటైజరు ఇతరత్రా వాటికి ఖర్చు చేశారు. ఆర్థిక సంఘం నిధులు వస్తే తాము చేసిన పనులకు బిల్లులు పెట్టుకోవచ్చనే ఉద్దేశ్యంతో సొంతంగా కొందరు పెట్టుబడి పెట్టేశారు. కనీసం ఈసారి అయినా పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పిద్దామనుకుంటే వచ్చిన నిధుల్లో కరెంటు చార్జీలకు చెల్లించాలని చెప్పడంతో సర్పంచ్‌లు ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. జిల్లాకు విడుదలైన సుమారు రూ.35 కోట్లలో అధిక శాతం కరెంటు బిల్లులకు చెల్లించాల్సి వస్తుందని సర్పంచ్‌లు వాపోతున్నారు.

ఆర్థిక సంఘం నిధులు విద్యుత్ బిల్లుల కేసరి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పంచాయతీలు ఏపీ ఈపీడీసీఎల్ సుమారు రూ. 150 కోట్లు బకాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పంచాయతీ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకురావడం, మరోవైపు బకాయిలు ఉన్న పంచాయతీలకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం వంటి చర్యల ఫలితంగా పంచాయతీ పాలకవర్గాలు తొలి ప్రాధాన్య విద్యుత్ బిల్లులకే ఇస్తున్నామని వాపోతున్నారు. కాకినాడ, కోనసీమ జిల్లాలతో పోల్చితే నూతనంగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. కాకినాడ, అమలాపురం జిల్లాలతో పోల్చితే. అత్యధికంగా బకాయిలు ఉన్న తూర్పుగోదావరి జిల్లా పై కేంద్రీకరించి బకాయిల వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సర్పంచులలో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది.

చిరు వ్యాపారులకు 'జగనన్న తోడు'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చిరువ్యాపారులకు చేయూతనందించడానికి జగనన్న తోడు 7వ విడతలో జిల్లాకు చెందిన 19,232 లబ్ధిదారులకు రూ.20.71 కోట్లు, జగనన్న తోడు 5 వ విడత వడ్డీ రాయితీ గా 20,818 మందికి రూ.43.57 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. మంగళవారం ఉదయం వర్చువల్ విధానంలో 'జగనన్న తోడు 7వ విడత', 'జగనన్న తోడు 5వ విడత' వడ్డీ రాయితీ' కార్యక్రమం సిఎం క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించారు. జిల్లా స్థాయిలో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా ఇచ్చే క్రమంలో అంగం నిలదదేమే కాకుండా, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ నేరుగా జమచేయడం జరిగిందన్నారు. చిరువ్యాపారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలి విడతలో అందించిన రూ.10 వేలను క్రమంగా పెరుగుతూ నేడు రూ.11 వేల నుంచి రూ.13 వేల వరకు తీసుకోవడం ద్వారా పేద కుటుంబాలు చెందిన వారు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయడం స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. నేడు 92 శాతం పైబడి జగనన్న తోడు రుణాలు లబ్ధిదారులు సకాలంలో చెల్లింపులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ నేపథ్యంలో తొలి విడతగా ఇచ్చిన రుణ పరిమితి రూ.10 వేల నుంచి తదుపరి రుణాలు రూ.13వేల వరకు బ్యాంకర్స్ ఇవ్వడానికి ముందుకు రావడం గమనార్హం అన్నారు. డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి తదితరులు ప్రసంగించారు. జిల్లాలో నియోజకవర్గాల వారీ జగనన్న తోడు లబ్ధిదారుల వివరాలు అనపర్తి నియోజకవర్గంలో 1845 మంది లబ్ధిదారులకు రూ.1.99కోట్లు, గోపాలపురం నియోజకవర్గంలో 2095 మందికి రూ.2.26 కోట్లు, జగ్గంపేట నియోజకవర్గం గోకవరంలో మండలంలో 629 మందికి రూ.67.70 లక్షలు,కొవ్వూరు నియోజకవర్గంలో 3228 మందికి రూ.2.51 కోట్లు, నిడదవోలు నియోజకవర్గంలో2628 మందికి రూ.2.83కోట్లు, రాజానగరం (రూరల్) నియోజకవర్గంలో 2532 మందికి రూ.2.73 కోట్లు, రాజమహేంద్రవరం(అర్బన్) నియోజకవర్గంలో 4707 మందికి రూ.5.07 కోట్లు, రాజానగరం నియోజకవర్గంలో 2468 మందికి రూ.2.66 కోట్లు జమ అయ్యాయి. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎస్.సుభాషిణి, డిపిఎం గణేష్, జెడ్ ఎస్ (టైలర్ లక్ష్మి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్నకలెక్టర్‌మాధవీలత, షర్మిలరెడ్డి,ఆకులవీర్రాజు

హక్కుల సాధన కోసం 'ఆశా'ల ధర్నా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

ఆశా వర్కర్ల తమ హక్కుల సాధన కోసం మంగళవారం రాజమహేంద్రవరం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలకు పని భారాన్ని తగ్గించాలని సంబంధం లేని పనులు చేయించరాదని ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలని అధికారులు, రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని నాణ్యమైన సెల్ ఫోన్ 4జిసిమ్ ఇవ్వాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోశమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల పనిభారం తగ్గించాలని, సెలవులు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఉదయం నుంచే ఎడతెరిపి లేకుండా వర్షం పడుతున్నా జిల్లా నలుమూలల నుండి వందల మంది ఆశా కార్యకర్తలు కార్యాలయం చేరుకొని వర్షాన్ని కూడా లెక్కచెయ్యకుండా తమ డిమాండ్లతో హోరెత్తించడంతో కార్యాలయం దద్దరిల్లిపోయింది. మధ్యలో డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు వచ్చి నాయకులు చెప్పే సమస్యలు విని పరిష్కారం కోసం కృషి చేస్తానని వినతి పత్రాన్ని స్వీకరించారు. ధర్నా సందర్భంగా జరిగిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.అన్నా మణి అధ్యక్షత వహించారు. అన్నా మణి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని భారాన్ని పెంచుతోందని రూ.10వేలు ఇస్తున్నామని 24గంటలు పని చేయిస్తున్నారని విమర్శించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాజులోవ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బేబీ రాణి మద్దతుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట లక్ష్మి నాగమణి, ధన లక్ష్మి, హైమావతి, మేరీ హవీలా, రాజకుమారి త్యాగలక్ష్మి, దుర్గా హేమ లత జ్యోతి నాయకత్వం వహించారు.

డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నాచేస్తున్నఆశాలు,సిఐటియు,కెవిపిఎస్ నాయకులుతదితరులు

ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలను ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక నిడదవోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులు ధర్నా నిరసన తెలియ జేశారు. ఎస్ఎఫ్ఐ నిడదవోలు నాయకులు నాని మాట్లా డుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలన్నిటికీ రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం ఇవ్వటం లేదని విద్యార్థులే బయట కొనుగోలు చేసుకోవాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ఒక సర్క్యులర్ ద్వారా విడుదల చేసిందని తెలిపారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ సిగ్గుచేటైన విధానం అని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వ లేని ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఏ రకంగా కృషి చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం వారి నిర్ణయాన్ని మార్చు కోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు అందరితో ఆందోళన చేస్తామన్నారు. అనంతరం డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రంఅందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించాలని రుచికరంగా ఉండేలా చూడాలని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అన్నారు. మోర్త జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం తహశీల్దార్ జి. కనకరాజుతో కలిసి ఎంపిపి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనకార్మికులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ను పాటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిటికెన సుజని, ఉప సర్పంచ్, ఇంచార్జ్ ఇఒపిఆర్‌డి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

కౌలు రైతులు, కౌలు రైతు గుర్తింపు కార్డు పొందేలా చర్యలు చేపట్టాలని తహశీల్దార్ జి.కనకరాజు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు, 11 నెలల కాల పరిమితికి గాను భూ యజమాని అంగీకారంతో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని చెప్పారు. ఈ కార్డుల ద్వారా కౌలు రైతులు పంట రుణం పొందేందుకు, పంట నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎవి విశ్వనాథరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

మనం పంపే రాకెట్లు సక్సెస్ అవుతున్నా.. జీతాలు ఇవ్వడంలో ఫెయిల్ అవుతున్నాం..!!

పలుచోట్ల జగనన్న సురక్ష

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జగనన్నసురక్ష కార్యక్రమం మంగళవారం పలుచోట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు.

కొవ్వూరు రూరల్ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ 100 శాతం సంక్షేమం అందుతుందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు.కొవ్వూరు మండలంలోని ఎన్‌జిఒ హోం రామ సొసైటీ-1 సచివాలయం పరిధిలోని 13, 15 వార్డులకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ధ్రువీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న 650 మందికి సంబంధిత పత్రాలను హోంమంత్రి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ చిలక లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో 900 సర్టిఫికెట్లు , 46 కౌలు కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎండబల్లి కవిత, నగ్గొండ సర్పంచ్ ఎండబల్లి శేఖర్ బాబు తదితర లు పాల్గొన్నారు. **గోకవరం** కృష్ణుని పాలెం తంటికొండ గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులు రౌతు ఆదిలక్ష్మి, బదిరెడ్డి సత్యనారాయణమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు జగ్గంపేట ఎంఎల్ఏ జ్యోతుల చంటిబాబు పాల్గొని ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గోకవరం మండల సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, రౌతు జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పెరవలి** ముక్కామల గ్రామ సచివాలయం వన్ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపిడిఒ డి.దామోదర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. లబ్ధిదారులకు పత్రాలు అధికారులు, గ్రామ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు, వైస్ ఎంపిపి పెండ్యాల శ్రీను, నీటిసంఘాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. **కడియం** వేమగిరిలో జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. రూరల్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ వి.స్వామి నాయుడు, తహశీల్దార్ సుజాత తో కలిసి వక్కలంక లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి యండమూరి లక్ష్మి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు. **నిడదవోలు** తాడిమళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ ఎస్.వీరబాబు కె.గంగరాజు, తాడిమళ్ల గ్రామ సర్పంచ్ బయ్యే రాధా, కార్యదర్శి టి. గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** ప్రజలకి అవసరమైన ధృ వపత్రాలను నేరుగా అందిస్తున్న మనత వైసిపి ప్రభుత్వానిదేనని జెడ్‌పి వైస్ ఛైర్పర్సన్ పోసిరాజు, ఎంపిపి పాల్గొని మలకపల్లి గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ఎంపిటిసి మైగాన్ వల్లభ శెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని మోర్త, కల్లూరి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం తహశీల్దార్ జి. కనకరాజు, ఎంపిడిఒ జిఎస్ఎస్‌కెఆర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ ఉస్సుమట్ల మనశాంతి, ఎంపిటిసి సభ్యులు వార్డు సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. **చాగల్లు** మండలం కలవలపల్లి, ఎంపిపి ఐల జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. కలవలపల్లి, కల్లాకూలో మొత్తం 1770 వివిధ రకాల పత్రాలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** 3,4 గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు.

కొవ్వూరులో లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేస్తున్న మంత్రి వనిత

నేడు జిల్లా కలెక్టర్ గోపాలపురం రాక

గోపాలపురం గోపాలపురంలో బుధవారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొంటారనిఎంపిడిఒ ఆర్.శ్రీదేవి మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు

జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఏపి స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25న కొవ్వూరులో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కొవ్వూరులో నిర్వహించే మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను మంత్రి విడుదల చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జొన్నకూటి సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లకు ఫోర్టిఫైడ్ రైస్

ప్రజాశక్తి-గోపాలపురం

రక్తహీనతను అధిగమించేందుకు రేషన్ కార్డు దారులకు, ప్రభుత్వ హాస్టళ్లకు ఫోర్ట్ ఫాయిడ్ రైస్ అందించనున్నట్లు డిఎస్ఒ పి.విజయ భాస్కర్ రావు తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీతో ఎండియు వాహనాల ద్వారా బియ్యం సరఫరా ముగుస్తుందని అన్నారు. గోపాలపురంలో ప్రతి నెల 88 నుండి 90శాతం వరకు బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు. అయితే 75శాతం వరకు మాత్రమే బియ్యం పంపిణీ జరిగిందని అన్నారు. అందుచేత మండలంలోని బీసీలు, కొవ్వూరుగూడెం ఎండియు సేల్స్ వర్తంబేజ్ తక్కువగా ఉన్న కారణం విఆర్ఒలను పిలిపించి వేగవంతం చేయాలని హెచ్చరించినట్లు తెలిపారు. అనంతరం గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమాదేవి, వీఆర్వో లు, పాల్గొన్నారు.

మండలంలో 60 శాతం వరినాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

మండలంలో వరినాట్లు 60 శాతం పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.విశ్వనాథ రావు మంగళవారం తెలిపారు. వర్షాలు పడి, వాతావరణం అనుకూలించడం, నీటిలభ్యతతో ముమ్మరంగా వరి నాట్లు జరుగుతున్నాయన్నారు. మండలంలో మొత్తం 12,357 ఎకరాలు సార్వా వరి సాగులో వరి ఎంటియు 1318, స్వర్ణ ఎంటియు7029, పిఎల్ 1100 రకాలు రైతులు నాటుతున్నట్లు ఆయన చెప్పారు.

ఉండ్రాజవరంపిహెచ్‌సిలో పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

చిన్నారులకు పిహెచ్‌సిలో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

బంగారు కొండ కార్యక్రమం లో భాగంగా మంగళవారం బరువు, ఎత్తు తక్కువ పిల్లల కు ఉండ్రాజవరం పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, తాడిపర్తిలో డాక్టర్ ఆర్.ఉషాదేవిలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, వైద్యులు తెలిపిన సూచనలు, సలహాలు తల్లిదండ్రులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.సుభాషిణి, ఎంఎల్ హెచ్‌పి డి.ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. **గోపాలపురం** పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు బంగారు కొండ కార్యక్రమం ఉపయోగపడుతుందని డాక్టర్ నవీన్ అన్నారు. మంగళవారం గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రంలో 104 ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ లో భాగంగా బంగారు కొండ ప్రోగ్రాంలో 30 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. డాక్టర్ నవీన్ మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదల, సీజనల్ జ్వరాలను గుర్తించడం, రక్త శాతం తెలుసుకోవడం అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి మందులు అందించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు రామలక్ష్మి, వెంకటలక్ష్మి, జయసుధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **సీతానగరం** మండల పిహెచ్‌సి వైద్యులు ఎవిఎల్.చైతన్య ఆధ్వర్యంలో బంగారుకొండ కార్యక్రమం నిర్వహించారు. సీతానగరం పిహెచ్‌సి, వంగలపూడి, ఉప్పుడిప్పలంలో గంగవరం అంగనవాడీ కేంద్రం, బొబ్బిల్లంక అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు బృందాలు ఏర్పాటు చేశారు. వైద్యపరీక్షలు చేసి పోషకాహార లోపం ఉన్న 54 మంది పిల్లలని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు, డాక్టర్ రాజు, డాక్టర్ యేసు రాణి, డాక్టర్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

'పిజిసెట్'లో 'ఎస్‌కెఆర్' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ విద్యార్థినులు ఎయు జూన్ నెలలో ఉన్నత విద్య ప్రవేశం కొరకు నిర్వహించిన పిజిసెట్ లో ప్రతిభను కనబరిచారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినుల వివరాలు: యు.త్రిపం జి(144), ఎస్.గీత ఉమాదేవి(186),వై.రాధికాసత్య(192), బి.పవిత్ర(209), కె.నాగమ్మ(251), వివిఎస్ భవాని(328), ఎమ్.దివ్యప్రసన్న(345), వి.సుజాత గోస్(503), జి.గౌతమి దుర్గ(512), ఎన్.ప్రవంతి(525), ఎమ్.ఆశ్రిత(767), ఆర్.సురేఖ, బి.జ్యోతిర్మయి, ఎన్.పావని, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎస్.మోనిశామహద్, బి.భువనేశ్వరి లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాఘవ కుమారి అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

సాగులో రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - పెరవలి

ముక్కామలలో క్షేత్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసే పద్ధతుల ద్వారా అధిక ఆదాయాన్ని పొందేందుకు శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ శిక్షణ ద్వారా శిక్షణ ఇచ్చారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ మాట్లాడుతూ ఏటిఎం మోడల్ వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఉమామహేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి గ్రామంలో మూడవ రోజు నిర్వహించిన గడప..గడ పకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చారు. సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులతో కలిసి నాలుగేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎంపీపీ జక్కంపూడి రాజా బుక్‌లెట్లను అందజేశారు. చినకొండేపూడి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే గడప..గడపకు కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో సీతానగరం మండల కన్వీనర్ గంటా శ్రీను, మండల కో-కన్వీనర్ కరుటూరి శ్రీరాంబాబు, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు డాక్టర్ బాబు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణకు చర్యలు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కొవ్వూరు డివిజన్ పరిధి లో ఓటర్ల జాబితా సవరణలో చేర్పులు, మార్పులకు సంబంధించిన డేటా పూర్తిస్థాయిలో పారదర్శకత నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని కొవ్వూరు ఆర్‌డిఒ, ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారి, ఎస్. మల్లిబాబు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో 2023-24 ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ సహాయ ఎన్నికల నమోదు అధికారులు వ్యక్తిగత పరిశీలన చేసే విధంగా బిఎల్‌ఒలను ఆదేశించనున్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, జె.విజయ మోహన్ కుమార్, జెఐఎస్.పోతరాజు, కె.రామకృష్ణ, ఎ.అరుణ కుమారి, బి.ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి పాదయాత్ర

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం నుంచి గోరేపల్లి మేరీమాత ఆలయం వరకు బుధవారం టిడిపి ఆధ్వర్యంలో సంఘీభావం పాదయాత్ర చేపడుతున్నట్లు మండలాధ్యక్షులు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చేందుకు సంఘీభావంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు బయలుదేరి దుద్దుకూరు మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

నేరాలు ఘోరాలు

21 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

21 కేజీల గంజాయిని ధవళేశ్వరంలోని స్థానిక చేకూరి లేఔట్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మర్రి ధర్మరాజు కుమార్, సింహాద్రి సూర్య కిరణ్, మహమ్మద్ జాహిద్, తడాల దొరయ్యతో కలిసి విశాఖపట్నంలోని ఏజెన్సీ నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చారు. సంఘటనా స్థలంలో నిందితులు ఉండగా పోలీసులు దాడి చేశారు. దొరయ్య పరారవగా మిగిలిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు.

కపిలేశ్వరపురంలో చోరీ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో బంగారం, వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. అంగర పోలీసులు మంగళవారం తెలిపిన వివరాలివి. కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన గరగపాటి వెంకట్రావు సూర్యావతి దంపతులు ఈ నెల 7న హైదరాబాద్ వెళ్లారు. తిరిగి సోమవారం ఇంటికి రాగా తలుపుల తాళాలు, బీరువా తాళాలు, పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. అంగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి సంఘటనా స్థలానికి చేరుకున్న మండపేట రూరల్ ఎస్ఐ అశోక్ అంగర పోలీస్ సిబ్బంది చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. కుటుంబ సభ్యుల నుంచి వివరాలను నమోదు చేశారు. కోనసీమ జిల్లా క్రైమ్ సిఐ గోవిందరావు పర్యవేక్షణలో క్లూస్ టీమ్, క్రైమ్ టీం, బందాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మండపేట రూరల్ సిఐ కె.శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో అంగర ఎస్ఐ జి.చంటి కేసు నమోదు చేశారు. రూ.2.40 లక్షల విలువైన సుమారు 60 గ్రాముల బంగారం 4 కేజీల వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

ఎరువుల బస్తాల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డు లోని యార్లగడ్డ గార్డెన్స్‌లో మంగళవారం పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా నిల్వచేసిన రూ.రెండు లక్షల విలువైన ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారంపై సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ వి.సురేష్, వ్యవసాయ శాఖ ఎడిఎ దైవ కుమార్ ఆధ్వర్యంలో యార్లగడ్డ గార్డెన్స్‌లో తనిఖీలు నిర్వహించారు. నిమ్మ తోటలో అక్రమంగా నిలవ చేసిన 271 ఎరువుల బస్తాలను గుర్తించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఎడిఎ దైవ కుమార్ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న ఈ ఎరువుల శాంపిల్స్ లేబరేటరీకి పంపుతామన్నారు. ఇప్పటివరకు ఎవరూ ఈ సరుకు తమదని రాలేదన్నారు. సిఐ అబ్దుల్ నబీ మాట్లాడుతూ బస్తాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

204 మద్యం సీసాలు సీజ్ : ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఎస్ఇబి అధికారులు నిర్వహించిన దాడుల్లో 204 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. కోరంగి పంచాయతి సీతారామపురంలోని పెట్రోల్ బంకు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా యానాం నుంచి ఏలేశ్వరం 8 కేసుల అక్రమ మద్యంను కారులో తరలిస్తున్న గంప లోకేష్, వినీత్, ఏలూరి ఆకాష్‌ను అరెస్ట్ అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో సెబ్ ఇన్స్పెక్టర్ జెవి.భవాని, ఎస్ఐ ఎంవివిబి.కుమార్, సిబ్బంది వీరభద్రరావు, దయాకర్ రావు పాల్గొన్నారు.

సత్తిబాబు మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన

సముద్రంలో వేటకు వెళ్లి న ప్రమాదంలో గల్లంతైన కాలాడి సత్తిబాబు మృతదేహం మంగళవారం సాయంత్రం లభ్యం అయింది. బలుసు తిప్ప గ్రామానికి చెందిన సత్తిబాబు మరి కొంతమందితో కలిసి ఫైబర్ బోటుపై సముద్రానికి చేపల వేటకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వస్తుండగా బోటు తిరగబడి పోవడంతో సత్తిబాబు గల్లంతయ్యాడు. మిగిలిన ఐదుగురు సురక్షితంగా బయటపడ్డారు. మృతదేహానికి స్థానికంగా పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మరణించిన సంఘటన నల్లజర్ల శివారు పోతవరం రోడ్డుపై మంగళవారం చోటు చేసుకుంది. నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం నబీపేట గ్రామానికి చెందిన చవల వెంకట్రావు (52) ఒక రైతుకు చెందిన ట్రాక్టర్‌పై పామాయిల్ గెలలు వేసుకుని నల్లజర్ల బైపాస్ రోడ్డు వద్ద ఉన్న కాటా దగ్గరకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి తిరగబడింది. వెంకట్రావు కిందకు దూకడంతో ట్రాక్టరు వెనుక చక్రం పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-మండపేట

ఏడిద సీతానగరం రోడ్డు నుంచి చింతాలమ్మ గుడికి వెళ్లే రోడ్డులోని రమణ గెస్ట్ హౌస్‌లో పేకాట శిబిరంపై రూరల్ ఎస్ఐ శివకృష్ణ తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేశారు. పేకాడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.60 వేల నగదు, 6 బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండుచోట్ల గుర్తు తెలిని మృతదేహాలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం, తాళ్లరేవు

గుర్తు తెలిని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన జాంబవాని పేట వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఐ.పోలవరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో జాంబవాని పేట వద్ద మురమళ్ల-కేశనకుర్రు పంట కాలువలో గుర్తు తెలియని 35 ఏళ్ల వ్యక్తి మృతదేహంపై విఆర్ఒ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం పంచాయతీ చింతాకులవారిపేటలో దమ్ము చేసిన వరి చేలో గుర్తు తెలియని మృతదేహం స్థానికులను ఆందోళనకు గురి చేసింది. గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న రైతు చేలో మృతదేహాన్ని గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్, మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు స్థానికుడు కాదని గ్రామస్తులు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిస్తే కోరంగి పోలీసులకు తెలపాలన్నారు.

యానాం వార్తలు

సత్కరిస్తున్న హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు

శేషితకు బెస్ట్ చైల్డ్ అవార్డు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి విద్యాశాఖలో నిర్వహించిన వివిధ పోటీల్లో యానాం విద్యానికేతన్ ఎయిడెడ్ హైస్కూల్‌కు చెందిన కెఎస్ఆర్ఎల్‌డి శేషిత క్రియేటివ్ ఆర్ట్‌లో బెస్ట్ చైల్డ్ అవార్డును గెలుచుకుంది. ఈ మేరకు కామరాజ్ నాడార్ జయంతి వేడుకల్లో శేషితకు నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని ముఖ్యమంత్రి రంగస్వామి అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని శేషిత, గైడ్ టీచర్ చిన్నాదేవిని హెచ్ఎం చిక్కాల వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా వెంకన్న అధ్యాపకుల బందం అభినందించారు.

నేడు బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - యానాం

యానాంలో ఎలక్టోరల్ రోల్స్‌పై ప్రి రివిజన్ కార్యకలాపాల్లో భాగంగా బుధవారం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఓటరు నమోదు, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి నెల రోజుల పాటు ఇంటింటా ఓటరు వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శిక్షణకు హాజరవ్వాలని కోరారు.

జెఎఒగా లోవరాజు

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖ (పిడబ్ల్యుడి)లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా లంక చిన లోవరాజు ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ (ఫైనాన్స్) రత్న గోష్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. లోవరాజు ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. ఇప్పటివరకు పిడబ్ల్యుడి జెఎఒగా పనిచేసిన వినకోటి ఉషారాణి డిఎటి డిడిగా బాధ్యతలు చేపట్టారు.

కాంచన మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఫెర్రీ రోడ్డుకు చెందిన యువతి మందంగి కాంచన (22) ఈ నెల 16న రాత్రి సమయంలో బాలయోగి వారధి పైనుంచి గోదావరిలో దూకి గల్లంతయిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడంతో కాంచన మృతదేహం కనకాల పేట పుష్కర ఘాట్ సమీపంలో లభ్యమైనట్లు ఎస్క్మి శేరు నూకరాజు తెలిపారు. అనంతరం మతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్క్మి తెలిపారు.

టిప్పర్‌ను ఢీకొన్న వ్యాన్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్

మల్లేపల్లి గ్రామ శివారు జాతీయ రహదారిపై పక్కనే ఆగి ఉన్న టిప్పర్‌ను వ్యాన్ ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్యాబిన్‌లో ఇరుక్కు పోయిన డ్రైవర్‌ను బయటికి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు

స్వచ్ఛ గ్రామాలపై సహకరించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిధిలోని 18 గ్రామ పంచాయితీలను సంపూర్ణ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిధిలో అందరు పంచాయితీ కార్యదర్శులతో స్వచ్ఛ సర్వేక్షణ్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయములు, పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్వహణపై, గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ, పంచాయితీల్లో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్, వర్మీకంపోస్టు నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, తడి పొడి చెత్త వేరు చెయ్యడంపై క్లాప్ మిత్రల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ, ఎఇ జి.పద్మరూప, ఎఒ విప్పర్తి వీరసాయిబాబు పాల్గొన్నారు.

వడ్లమూరులో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

వడ్లమూరులో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన అభివద్ధి పనులను మంగళవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు మాట్లాడుతూ తమ గ్రామంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సమస్యలు తెలియజేశారన్నారు. ఈ సమస్యలను దొరబాబు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయింపజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళి, బిక్కిన సాయి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం లారీని పట్టుకున్న సిబ్బంది

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పౌరసంబంధాల శాఖ అధికారులు పట్టుకున్నారు. చింతలపూడి మండలం పోతునూరు నుంచి కాకినాడ పోర్టుకు లారీలో సుమారు 25 టన్నులు బియ్యాన్ని తరలిస్తుండగా జాతీయ రహదారిపై పౌరసంబంధాల శాఖ అధికారులు పట్టుకున్నారు. లారీ యజమాని, డ్రైవర్‌పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ అక్రమ రేషన్ బియ్యం తరలింపులో తాడేపల్లిగూడెం చెందిన అధికార పార్టీ నాయకుడు ఉన్నాడని సమాచారం. భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టుబడినప్పుడు 7(1) కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలి. అధికార పార్టీ నాయకులు భారీ ఒత్తిళ్లతో రేషన్ బియ్యం అక్రమ రవాణా సూత్రధారులను విడిచిపెట్టి పాత్రదారులపై కేసులు నమోదు చేశారని ఆరోపణలు వస్తున్నాయి.

గురుకుల పాఠశాలకు ఎస్‌పి వితరణ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ బాబు రూ.లక్ష విలువైన నోటు పుస్తకాలను అందించారు. ఎస్ఐ జి.సతీష్ కుమార్ మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. పేదరికం నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్న అబ్దుల్ కలాం ఇతర మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT PARVATIPURAM
I.A 212 /2022 in OS 38/2016

BETWEEN:-
Mariserla Annapurnamma ...Petitioner/Plaintiff
AND:-
Maradana Rama murthy and Others ....Defendant/ Respondents

To: Respondent No
13. Maradana Bhanu Prasad S/o Late Simhachalam, aged 35 years, D.No 16-36-1, 4th street, Sambamurty Nagar, Kakinada, Kakinada District, Andhra Pradesh.

NOTICE

Please take notice that the above petition is filed seeking the relief of adding as legal heirs of Late Simhachalam who is defendant No 2 in the above suit and petition under order 22 rule 4 of civil procedure code which stands posted to **27th July 2023** for your appearance and on which date you should appear before the court, in person or through your advocate and if fail to appear on that day at 10:30 AM, the matter will be heard and decided ex-parte and as per the orders of this honorable court.

P.Venu Gopala Rao,
Advocate & Notary,
Balaji Nagar,
Vizianagaram.

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు : పెద్దాపురం
ఓ.ఎస్.నెం. 215/2022

బిట్వీన్:
చంద్రు జోగేశ్వరరావు ...వాది
మరియు
కానూరి రామలింగేశ్వరరావు ...ప్రతివాది
టు: ప్రతివాది:
కానూరి రామలింగేశ్వరరావు, తండ్రి: వీరబద్రరావు, డో.నెం. 3-139, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీ మీద దాఖలు చేసిన దావాలో మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది.04-08-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.** లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గుణ్ణం రవికుమార్
అడ్వకేట్, మెయిన్‌రోడ్డు, సామర్లకోట.
16-07-2023. సెల్: 96768 04050

In the Court of the 7th Addl. Junior Civil Judge Cum Addl. J.F.C. Magistrate, Rajamahendravaram
O.S. No. 262 of 2019

Between:
Komarthi Suryanarayana ...Plaintiff
AND
P.Vinod Joseph ...Defendant
Defendant:
Ponamalla Vinod Joseph
S/o. Peter William, Christian, aged 29 years, Employee in Water Works Department, D.No. 2-59-2/2, 10th Street, Sambhunagar, Alcot Gardens, Rajahmundry.

Whereas the above named plaintiff filed the suit O.S. no. 262 of 2019 on the file of 7th Addl. Junior Civil cum J.F.C., Magistrate, Rajahmundry against the defendant for recovery of pronote debt. The above case stands posted **to 26-07-2023 for your appearance at 10.30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

S.KUMAR
Advocate, Rajahmundry

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్టు, అమలాపురం
I.A. No. 210/2023 in
I.A. No. 235/2022 in
O.S. No. 13 of 2016

Between:
దారా సత్యమిల్లి విశ్వనాథ అంజిప్రకాష్ -వాది
మరియు
కనుమూరి సత్యనారాయణరాజు మరియు ఏడుగురు -ప్రతివాది

ముళ్ళపూడి రాధ, W/o. భాస్కరరావు, మెయిన్‌రోడ్, పేరవరం, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై వాజ్యములో పలుమార్లు మీకు సమన పంపినను ఉద్దేశ్యపూర్వకంగా సమను మీరు తీసుకొనుటలేదు. పై వాజ్యము ది. 11-08-2023 కి మీరు హాజరు అవుటకు కోర్టు వారు వాయిదా వేసినారు. కావున **ది. 11-08-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** మీరు గాని, మీ తరపున మీ ప్లీడరు గారు గాని హాజరు కాని యెడల మీరు Exparte చేయబడుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఎస్.కుమార్, అడ్వకేట్

In The Court Of The 4th Addl. Junior Civil Judge :: Kakinada
O.S.No. 418/2022

Between:
Canara Bank (Previously Syndicate Bank) Rep. by its Authorized Officer, Vakalapudi Branch, Kakinada. ...Plaintiff
AND
M/s. Sai Ram Awesome Car Decors. Rep. by its Prop: Singamsetti Harika and 2 Others. ...Defendants

TO: D-1: M/s. Sai Ram Awesome Car Decors, Rep. by its Proprietor Singamsetti Harika, Aged 37 Yrs, D.No. 21-2-4, Jawahar Street, Opp. Sravani Hospital, Salipeta, Kakinada.
D-2: Singamsetti Hari, S/o. Krishna Ra, Aged 40 Yrs, Business, D.No. 36-9-24/1, Kowthavari Street, (Temple Street) Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.26-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకట రమణ మూర్తి
అడ్వకేట్, గాంధీ నగర్,
కాకినాడ. సెల్: 98660 33899

In the Hon'ble Court of IIIrd Additional Junior Civil Judge, Kakinada
O.S.No. 381/2022

Between:
Karri Nookaraju ...Plaintiff
AND
1. Karri Dharma Rao
2. Karri Ratnam
...Defendants

TO: D-1: Karri Dharma Rao, S/o. Gova Raju, Hindu, aged 38 years, Occ: Business, R/o. D.No. 62-22-37, Lakshmi Nagar, Jagannadhapuram, Kakinada
D-2: Karri Ratnam, W/o. Dharma Rao, Hindu, aged 35 years, Occ: House wife, R/o. D.No. 62-22-37, Lakshmi Nagar, Jagannadhapuram, Kakinada

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.28-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

మేడపాటి రామారెడ్డి
అడ్వకేట్, డోర్ నెం.23-7-7/1
దుగ్గిరాలవారి వీధి, కాకినాడ
సెల్: 9059429999

గోకివాడ రైతుల దీక్ష విరమణ

ప్రజాశక్తి-పిఠాపురం

గోకివాడలోని అక్కినీడి వారి చెరువుకు నీరు వెళ్లే పుట్టకుంట కాలువపై షట్టర్లు తిరిగి ఏర్పాటు చేయాలని రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం విరమించారు. దీక్షా శిబిరం వద్దకు వచ్చిన భారత్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి మాట్లాడారు. రైతులు న్యాయం చేయాలని దీక్షలు చేస్తున్నా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీర్తి హరినాథ్ బాబు, మాజీ సర్పంచ్ సత్యానందం, నామా వెంకటరావు, ఉప సర్పంచ్ నామ సురేష్, పవన్ రైతులు తదితరులు ఉన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, పందలపాక గ్రామము, డోరు నెం. 5-96రు కాపురస్తులు **పడాల శ్రీరామారెడ్డి గారి కుమారుడు పడాల వీరవెంకట సత్యనారాయణరెడ్డి గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు తాలూకు ఆస్తి (భూమికి) సంబంధించి ది.3-11-2008 తేదీన రాజానగరం సబ్‌రిజిస్ట్రారులో రిజిస్ట్రీ కాబడిన **దస్తావేజు నెం. 4457/2008** కు సంబంధించిన లింకు దస్తావేజు అనగా ది. 6-8-2007 తేదీ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి గారి వద్ద నుండి నా క్లయింటు క్రయం పొందిన **దస్తావేజు 5421/2007 (SRO, రాజానగరం)**ను ది. 4-7-2023వ తేదీన నా క్లయింటు కాకినాడ డైరీ ఫామ్ సెంటర్ దగ్గర గల బంధువులు ఇంటికి తీసుకొని వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్
డోర్ నెం. 23-7-7/1, దుగ్గిరాలవారి వీధి
కాకినాడ, సెల్: 9059439999

దస్తావేజులు పడిపోయినవి

నా పేరు పిన్నమరాజు సూర్య వెంకట సుబ్బరాజు అలియాస్ సుధీర్‌రాజు, S/o. వెంకట సుబ్బరాజు. నాది రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం. ది. 12-07-2023వ తేదీన మా అమ్మగారు పిన్నమరాజు అనంతలక్ష్మి సత్యవతి, W/o. వెంకట సుబ్బరాజు సంబంధించి విశాఖపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రీ అయిన **ఒరిజినల్ దస్తావేజులు (1) 6523/82 (30-6-1982), (2) 6829/82 (01-07-1982), (3) 2236/57 (02-08-1959), (4) 2023/50 (01-11-1950)** నా బండి కవర్‌లో పెట్టి మా ఇంటి నుండి వెల్దుర్తి మా పొలం వద్దకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చి చూసుకునేసరికి సదరు దస్తావేజులు పెట్టిన కవర్ కనిపించలేదు. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాలో అందజేయగలరు.

పిన్నమరాజు సూర్య వెంకట సుబ్బరాజు (సుధీర్‌రాజు), S/o. వెంకట సుబ్బరాజు,
డోర్ నెం. 3-7, రాజుల వీధి, రాపర్తి గ్రామం
పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 98488 33389

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 12/2019

Between:
గాదిరాజు సత్యనారాయణరాజు -వాది
AND
1) మట్ట రాజు
2) తోట రాము -ప్రతివాదులు
To:
D-1: మట్ట రాజు, S/o. ఇస్సాకు, ఫ్లాట్ నెం. 134, వెంకటాద్రి టౌన్‌షిప్, పేజి-3, గట్‌కేసరి మండలం, నారపల్లి పోస్టు, రంగారెడ్డి జిల్లా, Native of కేశనకుర్రు గ్రామం, ఐ.పోలవరం మండలం.

ఈ పై నెంబరు దావాను వాది మీపైన దావా ఆస్తికి హక్కుదారుడుగా నిర్ణయించి భూమిని స్వాధీనం చేయమని మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా పెండింగులో ఉండగా వాది గారు చనిపోయినారు. వాది గారి వారసులుగా గాదిరాజు వసుదేవవర్మ వగైరాలు I.A. No. 288/2019 పిటీషన్ దాఖలు చేసి వార్ని దావాలో వాది తరుపున అతని వారసులుగా జాయిన్ చేయమని కోరుచూ దాఖలు చేసియున్నారు. అలాగే దావాతో పాటుగా I.A. No. 33/2019 అను పిటిషన్‌ను దావా తేలేవరకు దావా ఆస్తిని ఎవ్వరికి ట్రాన్సఫర్ చేయకుండాను, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇప్పించమని కోరుచూ దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు I.A. 288/2019, I.A. 33/2019 లలో మీకు నోటీసులు అమలు నిమిత్తం మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 20-7-2023వ తేదీ అయి వున్నది. వాయిదా రోజు మీరు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెనన్నీ, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునన్నీ ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్స్, ముమ్మిడివరం
ముమ్మిడివరం సెల్:9440041751
ది.12-7-2023 సెల్:9440528135

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.21/2023, E.P.44/2010
O.S.69/1996

పిటీషనర్లు / 3rd Party Purchases:
1) శ్రీ మానేపల్లి దుర్గా నాగ వెంకట కుమార్, తండ్రి: నరసింహారావు, వయస్సు 32 సం॥లు, హిందూ, పురుషుడు, వ్యాపారం, డో.నెం. 2-15-1/2, నిడదవోలు, NDD JCJC.
2) శ్రీమతి మానేప్లి అనూష, భర్త: దుర్గానాగ వెంకట కుమార్, వయస్సు 30 సం॥లు, హిందూ, Housen Wife, D.No. 2-15-1/2, నిడదవోలు, NDD JCJC.
D.H.R. /Original Purchases:
3) Smt. Mohamuda Begum, W/o. Syed Jaheesuddin, Age 70 Years, Muslim, Nidadavole, NDD JCJC.
Respondents /J.D.R's:
1) Smt. Asiay Begum (Died)
2) S.A. Aziz (Died)
3) Smt. Fathima Begum, W/o. Abdul Sattar, Age 70 Years, Muslim, Female, D.No. 7-2-10, Ganapathi Centre, Sri Kirana Shop, Near Noble Convent, Nidadavole, NDD JCJC.
4) S.A.Jabbar, S/o. Syed Mohamood, Age 67, Male, Muslim, Visakhapatnam, VSKP SCJC.
5) Sh. Rehman, S/o. Syed Mohamood, Age 65, Muslim, Male, Jangareddigudem, JRG JCJC.
6) S.Z.Rehman, S/o. Syed Mohamood, Age 65, Muslim, Male, Nidadavole, NDD JCJC.
7) Smt. Jamola Begum, W/o. Ajmathulla, Age 65, Female, Muslim, Nidadavole, NDD JCJC.
8) Smt. Rahima Begum, W/o. Jaheeruddin, Age 52, Muslim, Female, Nidadavole, NDD JCJC.
9) S.A.khayyum, S/o. Syed Mohamood, Age 50, Muslim, Male, Nidadavole, NDD JCJC.
10) Smt. Samshad Begum, W/o. S.A. Aziz, Age 63, Muslim, Male, Nidadavole, NDD JCJC.

పై నెంబరు ఇ.పి. గ్రంధములో కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు వ్రాసి ఇచ్చిన ది.30-07-2013వ తేదీ గల క్రియ దస్తావేజు షెడ్యూలులో ఆర్.ఎస్.నెం. 187/5 బదులుగా ఆర్.ఎస్.నెం. 187/2 గా వ్రాయబడి నిడదవోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడినది. అందు కారణంగా ఆర్.ఎస్.నెం. 187/2 బదులుగా ఆర్.ఎస్.నెం. 187/5 మార్పు చేయవలసినదిగా కోరుచూ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటీషనర్లు / 3rd Party Purchases పిటీషను దాఖలు చేసితిరి. సదరు ఆర్.ఎస్.నెం. 187/2 బదులుగా ఆర్.ఎస్.నెం. 187/5 మార్పు చేయుటకు అభ్యంతరములు ఉన్న ఎడల **ది.28-07-2023 వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారు పిలిపించేటైముకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించడమగును.

వాయిది తేదీ : 28-07-2023

CH.NAGA KUMAR
Kovvuru, Advocate
Dt. 06-07-2023 Kovvuru.

గ్రామపంచాయతి కార్యాలయం, యస్.యానాం

ఆ.క. నెం. 02/Ted/2023 తేది:15-07-2023

టెండరు నోటీసు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, యస్.యానాం గ్రామపంచాయతి పరిధిలో ఈదిగువ షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు గాను ది. 21-7-2023వ తేదీ ఉదయం 10 గం॥లకు సీలు వేసిన టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని పంచాయతి షరతులకు, ఇంజనీరింగు అధికారుల షరతులకు లోబడి సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు 12 గం॥లకు అప్పటికి హాజరుగా ఉన్న టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ఈ దిగువ షెడ్యూలులో తెలిపిన వివరముల ప్రకారము అంచనా మొత్తముపై 1% డిపాజిట్ విధిగా ఈ కార్యాలయం నందు చెల్లించి సక్రమమైన రశీదు పొంది టెండరు దరఖాస్తునకు జతపరచి దాఖలు చేయవలెను. టెండరు ధరావతు చెల్లించని, సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. పంచాయతి పన్ను బకాయిలు గాని, ఏ ఇతర బకాయిలు గాని పంచాయతీకి కలిగి ఉన్నవారు టెండర్లు దాఖలు పరచుటకు అనర్హులు. మిగతా విషయములు గాని, టెండరు షెడ్యూల్డు కొరకు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పనుల వివరములు	అంచనా విలువ	చెల్లించవలసిన ధరావత్తు
1.	S. యానాం గ్రామపంచాయతి పరిధిలో బీచ్ రోడ్డు నుండి గుత్తుల కిరణ్‌కుమార్ యింటి వరకు సిసి రోడ్డు నిర్మాణం	5 లక్షలు	5000/-
2.	S. యానాం గ్రామపంచాయతి పరిధిలో కడలి అబ్బులు యింటినుండి కాంద్రేగుల సూర్యారావు యింటి వరకు సిసి రోడ్డు నిర్మాణం	5 లక్షలు	5000/-
3.	S.యానాం గ్రామపంచాయతి పరిధిలో దంగేటి సత్యనారాయణ యింటి వద్ద నుండి పంచాయతి కార్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణము	4 లక్షలు	4000/-
4.	S.యానాం గ్రామపంచాయతి పరిధిలో శ్రీరామ్‌నగర్ మావుళ్ళమ్మ యింటి వద్ద నుండి లంకే సీతమ్మ యింటి వరకు సిసి రోడ్డు నిర్మాణం	4 లక్షలు	4000/-
5.	S.యానాం గ్రామపంచాయతి పరిధిలో దంగేటి సత్యనారాయణ యింటి వద్ద నుండి పంచాయతి కార్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణము	4 లక్షలు	4000/-
6.	S.యానాం గ్రామపంచాయతి పరిధిలో జల్లివారి పేటలో అసంపూర్తిగా ఉన్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలు పని పూర్తిచేయుటకు	5 లక్షలు	5000/-
7.	S.యానాం గ్రామపంచాయతి పరిధిలో శ్రీరామ్‌నగర్ లంకే సీతమ్మ యింటి నుండి లంకే చిరంజీవి యింటి వరకు పంచాయతి సిసి డ్రయిన్ లెవెల్ చేసి డ్రయిన్‌పై ఆర్.సి.సి. కవర్ స్లాబ్స్ నిర్మాణము	5 లక్షలు	5000/-
8.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో కాయల రాజేశ్వరరావు యింటి నుండి పడమట మరిడి యింటి వరకు సిసి డ్రయిన్ నిర్మాణము	5 లక్షలు	5000/-
9.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో పాత పి.డబ్ల్యు.ఎస్. స్కీం ఫిల్టర్లు-1 ఇసుక నింపి రిపేరు చేయుట	5 లక్షలు	5000/-
10.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో పాత పి.డబ్ల్యు.ఎస్. స్కీం ఫిల్టరు-2 ఇసుక నింపి రిపేరు చేయుట	5 లక్షలు	5000/-
11.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో న్యూ పి.డబ్ల్యు.ఎస్. స్కీం ఫిల్టరు-1 ఇసుక నింపి రిపేరు చేయుట	5 లక్షలు	5000/-
12.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో న్యూ పి.డబ్ల్యు.ఎస్. స్కీం ఫిల్టరు-2 ఇసుక నింపి రిపేరు చేయుట	5 లక్షలు	5000/-
13.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో పి.డబ్ల్యు.ఎస్. స్కీం నందు 0.5 KL మైక్రో ఫిల్టరు రిపేరు చేయుట	5 లక్షలు	5000/-
14.	S.యానాం గ్రామపంచాయతి ఏరియాలో పి.డబ్ల్యు.ఎస్. స్కీం నందు వైరింగ్ (ఎలక్ట్రికల్) చేయుట	5 లక్షలు	5000/-
		67 లక్షలు	**67,000/-**

షరతులు: (1) టెండరు గ్రామపంచాయతి ఆమోదమునకు లోబడి ఆమోదించబడతాయి. (2) టెండర్లను ఏ కారణము చూపకుండా ఆమోదంచుటకు గాని, రద్దుపరచుటకు గాని కార్యదర్శి వారికి అధికారము కలదు. (3) ప్రభుత్వం వారి ఉత్తర్వులకు లోబడి పనులు చేపట్టుటకు వర్కు ఆర్డరు జారీ చేయబడును. (4) టెండరుదారులు పాన్ కార్డు GST కలిగి ఉండవలెను. (6) టెండరుదారులు సంబంధిత యింజనీరింగు అధికారుల సూచనలకు లోబడి పని చేయవలెను. (7) గ్రామపంచాయతి యొక్క ఆర్థిక పరిస్థితులను బట్టి మరియు ప్రభుత్వం వారు జారీ చేయు మార్గదర్శిక సూత్రములను అనుసరించి చెల్లింపులు చేయబడును. (8) టెండరు ఆమోదించబడిన తేదీ నుండి 15 రోజులులోగా అగ్రిమెంటు చేయవలెను. (9) పైన ఉదహరించిన పనులకు వర్కు ఆర్డరు యిచ్చిన 2 నెలలలో పని పూర్తిచేసి అప్పగించవలెను. (10) అడ్వాన్సు పేమెంటు ఇవ్వబడదు.

శ్రీమతి జోగి రాజేశ్వరి
సర్పంచ్
గ్రామపంచాయతి, యస్.యానాం
ఉప్పలగుప్తం మండలం

శ్రీమతి కె.యస్.గౌరీకుమారి
ఇన్‌ఛార్జి కార్యదర్శి
గ్రామపంచాయతి, యస్.యానాం
ఉప్పలగుప్తం మండలం